## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

- రేవంత్ తీరును తప్పుబడుతున్న రైతులు
- బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలంటూ స్పష్టం
- కరెంట్, ధరణిపై కాంగ్రెస్ అక్కసు
- వ్యవసాయన్ని భ్రష్టుపట్టించేలా వ్యాఖ్యలు

# నువ్వొద్దు.. నీ పాలనొద్దు

### మళ్లీ పడిగాపులు తప్పవు..



కరెంట్ తగ్గిస్తే రైతులకు మళ్లీ పడిగాపులు తప్పవు. పనులు ఆగం కావడం ఖాయం. వ్యవసాయనికి సాగునీరు ఎంత ముఖ్యమో కరెంట్ కూడా అంతే.. సాగు అనేది నిత్య ప్రక్రియ. దానికి సమయమంటూ ఉండదు. ఏ సమయంలో ఏం పని చేస్తడో రైతుకే పాలుపోదు. ఒక్కోసారి నారుమడి కోసం చల్లడానికి నీళ్లు అవసరమైతయ్. అలాగే నారు కోసం నీరు అవసరమైతది. ఈ పనులకు సమయం ఉండదు.. సాగుతా పోతవి. ఇంత పెద్ద శాత ఉండే సేద్యానికి మూడుగంటల కరెంట్ అంటే అన్ని వదులుకొని బోర్లకాడ కూసోవాలె. మూడుగంటల కరెంట్ వస్తే మా పిల్లల్ని స్కూల్ మాన్పిచ్చి అందరం సేను కాడనే ఉండాల్సి వస్తది. పంట తీసిన తర్వాత కొత్త పంటకి పది ఆస్పర్ల మోటర్‌తో భూమిని తడపాలంటే ఎకరానికి రెండ్రోజులు పడ్తది. అటువంటిది, మూడుగంటల, ఐదు కరెంట్ అయితే కొంచమే పారుతది. మళ్లీ మరుసటి రోజు కూడా అంతే పారుతది. మరి ముందుకు ఎట్ల పోతదో కాంగ్రెసోళ్లే చెప్పాలి. కాబట్టి 24 గంటల కరెంట్ ఉంటేనే సేద్యమైతది. భూమి కూడా బస్తీ అయితది. లేకపోతే దున్నడానికి ఇబ్బందులే, పంట కోయడానికి, పంట వేయడానికి ఇబ్బందులే ఉంటవి. కాబట్టి కాంగ్రెస్‌కు రైతుల గురించి ఏం తెల్వదు. ఆ పార్టీని నమ్ముకుంటే మనకు కన్నీళ్లు తప్పవు. 24 గంటల కరెంట్ ఉండాలి. రైతుకు భీమా ఉండాలి. కుటుంబం భరోసాగా ఉండాలంటే కారు గుర్తే మాకు దిక్కు.

**- కృష్ణయ్య, రైతు, కొత్తూర్ గ్రామం, మిడ్జిల్ మండలం**

### కాంగ్రెసోళ్లను నమ్మితే ఆగమే



కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే ఖచ్చితంగా ఆగమైతం. గతంలో కాంగ్రెసోళ్ల పాలనలో కరెంట్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాం. మళ్లీ వాళ్ల మాటలు నమ్మే పరిస్థితుల్లో లేం. గత ప్రభుత్వాల హయాంలో కరెంట్ సరిగా లేక పంటలు ఎండిపోయి వలసలు పోయేవాళ్లము. వారు రైతులను ఏ మాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడేమో రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని అంటున్నారు. కానీ వారు మూడు గంటల కరెంట్ ఇస్తే పండించే పంటలకు నీళ్లు ఎలా కడుతాం. అందరూ ఎట్లా బతుకుతారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ మాకు 24 గంటల కరెంట్ ఇస్తుండు. ఇప్పుడు నీళ్లు కట్టుకోడానికి ఎలాంటి ఇబ్బందులు లేవు. మళీ కేసీఆర్ సార్‌కే ఓటు వేసి గెలిపించుకుంటాం.

**- లక్ష్మీదేవమ్మ, రైతు, నాగర్‌కర్నూల్**

### ఇప్పుడు కరెంట్ మంచిగా ఇస్తున్నారు..



గత ప్రభుత్వాల హయాంలో కరెంటే సరిగ్గా ఉండేది కాదు. మూడు గంటల కరెంట్ ఉండడంతో ఇంటికాడ ఉన్నోళ్లను వదిలేసి పంట చేళ్లపోటి పోయి రాత్రులు కాపలా ఉంటూ నీళ్లు పారబెట్టుకునే వాళ్లం. కేసీఆర్ సీఎం అయ్యాకా ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీరు అందిస్తుండు. ప్రజలకు ఎన్నో మంచి పనులు చేయడంతోపాటు రైతులకు అనేక వసతులు కల్పించి 24 గంటల పాటు కరెంట్ మంచిగా అందిస్తుం డడంతో రైతులందరూ ఏటా రెండు పంటలు పండించు కుంటున్నారు. కాంగ్రెసోళ్లు ఇప్పుడొచ్చి అది చేస్తాం, ఇది చేస్తాం అంటే ఎవరం నమ్మకంగా ఇప్పుడు కరెంట్ మంచి గా ఇస్తున్న సీఎం కేసీఆర్ సార్‌కు మా మద్దతు ఉంటుంది.

**-చంద్రశేఖర్, రైతు, నాగర్‌కర్నూల్**

### రైతు బతుకు ఆగమే..



నాకున్న ఐదెకరాల్లో వరి సాగుచేశాను. 5 హెచ్‌పీ మోటర్ ఉన్నది. 24 గంటల కరెంట్ ఉండడంతో ఆ మోటర్ వాడేందుకు వీలవు తున్నది. కానీ, భూమిలో ఊట సరిపోక ఎకరం వరి పంట ఎండిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇచ్చి.. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకో వాలని చెబుతున్నారు. వ్యవసాయం గురిం చి తెలవని వాళ్లు చెప్పే మాటలివి. రేవంత్ రెడ్డిని నమ్మి ఓట్లు వేస్తే రైతు బతుకు ఆగమైత ది. గత కాంగ్రెస్ పాలనలో రైతులకు కంటి నిండా కునుకు ఉండేది కాదు. పొలం, ఇంటి కాడికి తిరగడానికి కాళ్లకు నిలకడ ఉండేది కాదు. ఎరువులు ఉంటే, విత్తనాలు ఉండ కుండె, విత్తనాలు ఉంటే ఎరువులు ఉండ కుండె. వాటికి కూడా తిండి తిప్పలు మాని ఎండలో లైన్‌లో నిలబడి అలసిపోతే చెప్పు లు పెట్టి పక్కకు వచ్చి ఒరిగెటోళ్లం. ఇక కరెంటు కష్టాలైతే చెప్పనవసరం లేదు. మళ్లీ రైతులకు మధ్య కౌలుపేరుతో కొత్త పంచాయితీ తీసుకొచ్చి పెడుతుండ్రు. కౌలురైతు పేరును కాలంలో ఎక్కిస్తే హ క్కుల పేరుతో తలలు పగల గొట్టుకోవా ల్సి వస్తుంది. పంటలు బాగా పండడం వల్ల ధరలు కూడా బాగా పెరిగినవి. ప్రతి రైతు కోటీశ్వరుడిని అనే ధైర్యంతో ఉన్నారు. కాంగ్రెస్ వస్తే పంటలు పండవు. భూము లు ధరలు మళ్లీ పడిపోయి అంతా నష్టమే జరుగుతుంది. ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆ తిప్పలు ఏం లేవు. అంతేకాక రైతుబంధు, రైతుబీమా ఇస్తుం డు. మంచి చేసెటోళ్లను కాదని ముంచే మాటలు చెప్పే వాళ్లకు ఓటేస్తే మన గోతిని మనమే తోడుకున్నట్లు అవుతుంది. ప్రతి ఒక్కరూ కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలి.

**-కుమ్మరి వెంకట్రాములు, రైతు, వేముల గ్రామం, మూసాపేట మండలం**

### కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కటకటే..

పదేళ్ల కిందట కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలను కళ్లారా చూశాం. మళ్లీ వాళ్లు పొరపాటు న అధికారంలోకి వస్తే వారిచ్చే మూడు గంటల కరెంట్ రైతులకు కటకటే ఎదురుకానున్నది. కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటుం డు అసలు ఆయనకు వ్యవసాయం పట్ల ఏమైనా కనీసం అవగాహ న ఉందా.. ? 3 గంటల కరెంట్‌తో ఒక ఎకరం కూడా సరిగా పారదు. రైతులందరూ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే దాదాపు రూ. 1 లక్ష పైగా అవుతుంది ఆ డబ్బులు రైతులకు రేవంత్ రెడ్డి ఇస్తాడా. రైతులంతా ఇచ్చే మూడు గంటల్లో 10 హెచ్‌పీ మోటర్లు ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్‌లో ఫీడర్లు కాలిపోవు. ఈ మాత్రం తెలియని రేవంత్‌రెడ్డి వ్యవసాయం గురించి నోటికి వచ్చినట్లు తగదు. బీఆర్ఎస్ ప్రభుత్వమే రైతులకు ఇప్పుడు 24 గంటల కరెంట్ ఇస్తుంది. సీఎం కేసీఆర్ ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది తప్పా. ఎవరొచ్చినా రైతులకు నష్టమే.

**- ఎనుమల్ల రమేశ్, రైతు, ఆమనగల్లు**



### కరెంట్ కష్టాలు ఇక చాలు..



కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేక ఎంతో ఇబ్బంది పడ్డాం. వారు కరెంట్ సక్రమంగా ఇవ్వకపోవడంతో తెల్లవార్లు పొలాల వద్ద పడిగాపులు కాసినా మడి సక్కగా తడిసేకాదు. దీంతో ఎన్నో పంటలు ఎండబెట్టుకొని నష్టపోయిన ఘటనలు ఉన్నాయి. అలాంటి కష్టాలు మరోసారి చూడదలు చుకోలేదు. తెలంగాణ వచ్చినాక సీఎం కేసీఆర్ అయ్యాక వ్యవసాయానికి 24 గంటల పాటు కరెంట్ ఇస్తుండడడంతో రైతులం పొలాల వద్ద పడిగాపులు గాసే పరిస్థితి లేకుండా పోయింది. ఎప్పుడుపడితే అప్పుడు పొలాలకు వెళ్లి నీళ్లు పెట్టుకొని రెండు పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెసోళ్లు వస్తే 3 గంటలు ఇస్తామనడం చూస్తే భయంగా ఉంది. వ్యవసాయం మళ్లీ ఆగమవుతుందని ఆందోళనకు గురవుతున్నాం.

**-కృష్ణయ్య,**
**రైతు, తిప్పారెడ్డిపల్లి, వంగూరు మండలం**

### కాంగ్రెసోళ్లను నమ్మితే ఖర్చు దండుగ..

తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుండడంతో నాకున్న ఒక్క బోరు మోటర్‌తో దాదాపు 6 ఎకరాల భూమిలో వరి పంట వేశాను. సాగునీరు పుష్కలంగా ఉన్నాయి. మిగిలిన భూమిలో పత్తి పంట వేశాను. నిరంతరం కరెంట్ ఉండడంతో పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్‌తో సాగు చేయాలని చెప్పడంతో ఎలాంటి ప్రయోజనం ఉండదు. 10 హెచ్‌పీ మోటర్ కొనుగోలు చేసేందుకు చాలా ఇబ్బందులవుతాయి. ఇప్పటివరకు ఉన్న పైపులైన్‌లతో 10 హెచ్‌పీ మోటర్ ద్వారా నీటిని పంపింగ్ చేస్తే పైప్‌లైన్‌లు పగిలిపోతాయి. చివరకు పైపులైన్‌లు కూడా మార్చుకోవాలి. మోటర్, పైప్‌లైన్ ఇతరత్రా సామగ్రికి చాలా ఖర్చులు అవుతాయి. వీటికి డబ్బులు ఎవరు ఇస్తారు. ఇప్పుడు ఉన్న 24 గంటల కరెంటే బాగుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలం పనులు పూర్తి చేసుకుని ఇంటికి వస్తున్నాం. 3, 5 గంటలు కరెంట్ ఇస్తే మళ్లీ పొలాల వద్ద జాగరణ చేయాల్సి వస్తుంది. కరెంటు షాక్, పాము కాటుకు గురికావాల్సి వస్తుందేమో అని భయమైతుంది. నిరంతరం మా గురించి ఆలోచిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా ఓటు.

**- బోయ అశోక్, రైతు, కొత్తపల్లి గ్రామం, నర్వ మండలం**



### పటేలా మళ్లీ పొలాలకు వెళ్లాలా..?



వ్యవసాయానికి తెలంగాణ సర్కారు అందిస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌తో రైతులు బాగుపడుతుండ్రు. లోఓల్టేజీ సమస్యలు, మోటర్లు కాలిపోవుడు ఇప్పుడు లేవు. ఇది వరకు కరెంట్ కోసం పడ్డ బాధలు గుర్తొ స్తే దుఃఖం వస్తుంది. పొలాలకు నీళ్లు పెట్టేందుకు అర్ధరాత్రి పోయేది. పాములు, తేళ్లు కరుస్తాయని భయభయంగా ఉండేది. సీఎం కేసీఆర్ సార్ పుష్కలంగా అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో రైతు లు సంతోషంగా ఉండ్రు. రైతు మంచిగుంటే కాంగ్రెసోళ్ల కండ్లు మండు తున్నాయి. వారి పాలనలో వ్యవసాయం పూర్తిగా ఆగమై రైతులు బతకనికే పట్నం బాట పట్టారు. ఏవుసం తెల్వనోళ్లు కూడా కరెంట్ గురించి మాట్లాడుతుండ్రు. కాంగ్రెసోళ్లు ఇస్తామంటున్న మూడు గంటల కరెంట్‌తో పొలం పారదు. 10 హెచ్‌పీ మోటర్లతో ఏ రైతు కూడాఎవుసం చేయడు. రైతులంతా ఆ మోటర్లను వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. రైతులను కడుపులో పెట్టి చూసుకుంటున్న సీఎం కేసీఆర్ సార్‌నే తిరిగి గెలిపించుకుంటాం.

**- జంగయ్యగౌడ్, రైతు, మర్రిపల్లి, కడ్తాల్ మండలం**